**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :114 | శుక్రవారం, నవంబర్ 22, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# అదానీపై అమెరికా అరెస్ట్ వారెంట్

## మోసం, లంచం ఆరోపణలపై కేసు నమోదు

## మేనల్లుడు సాగర్‌తోపాటు మరో ఆరుగురికి కూడా..

భారత కుబేరుడు, అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదైంది. యూఎస్ కోర్టు ఆయనపై అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. మోసం, లంచం ఆరోపణలపై ఈ వారెంట్ జారీ చేశారు. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి.



- సోలార్ ప్రాజెక్టుల కోసం అధికారులకు లంచాలు
- 2,238 కోట్ల లంచం కోసం రుణాలకు యత్నం
- మాయమాటలతో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు బురిడీ
- ఎఫ్‌సీపీఏ పరిధిలోకి కేసు.. అగ్రరాజ్యం ఎంట్రీ
- నేరం రుజువైతే ఐదేండ్ల జైలు, భారీ జరిమానా?!
- అమెరికాలో కేసుతో అదానీకి కెన్యా షాక్
- ఎయిర్‌పోర్ట్, విద్యుత్తు లైన్ల కాంట్రాక్టులు రద్దు

2లో

హైదరాబాద్: భారత కుబేరుడు, అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదైంది. యూఎస్ కోర్టు ఆయనపై అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. మోసం, లంచం ఆరోపణలపై ఈ వారెంట్ జారీ చేశారు. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా అరెస్టు వారెంట్ కూడా జారీ అయినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రపంచ దేశాలు పునరుత్పాదక శక్తి రంగంవైపు అడుగులు వేస్తున్న క్రమంలో సౌర విద్యుత్తు రంగంలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ సోలార్



## 25 నుంచి పార్లమెంట్

16 బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం



## సనాతన ధర్మం సమున్నతం

- గాలి, నేల, నీరు, నింగి, నిప్పులోనూ దేవుడిని చూస్తాం
- ప్రకృతికి దండం పెట్టే పవిత్రమైన హిందూ ధర్మం మనది
- ఆ సంస్కృతిని కాపాడుకోవాలి: వెంకయ్య నాయుడు
- అట్టహాసంగా లోక్‌మంథన్-2024 ఎగ్జిబిషన్ ప్రారంభం
- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు.: కిషన్‌రెడ్డి




## హస్తినలో మొదలైన ఎన్నికల హడావుడి

- అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణను ప్రారంభించిన బీజేపీ, ఆప్
- 11 మందితో అప్పుడే ఆప్ తొలిజాబితా
- సన్నాహాల్లో వెనుబడినట్లు కనిపిస్తున్న కాంగ్రెస్

2లో

## మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశాం



- మత్స్యకార దినోత్సవం సందర్భంగా గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్
- వారి స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం
- 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం
- వేట నిషేధ సమయంలో 1,23,519 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం

# హరీశ్‌రావు కొన్న భూములపై విచారణ

- కొండపోచమ్మసాగర్ కోసం తొలుత భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు
- హరీశ్ రైతుల్ని బెదిరించి భూములు కొన్నాక దాన్ని రద్దు చేశారు
- మీడియాతో మంత్రి పొంగులేటి

కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ దగ్గర రైతులను బెదిరించి అప్పటి మంత్రి హరీశ్‌రావు భూములు కొనుగోలు చేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరుగుతోందని చెప్పారు.



2లో

హైదరాబాద్: కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ దగ్గర రైతులను బెదిరించి అప్పటి మంత్రి హరీశ్‌రావు భూములు కొనుగోలు చేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఈ రిజర్వాయర్ కోసం తొలుత భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారని.. దీనివల్ల రైతుల భూములు పోతాయని బెదిరించి హరీశ్ ఆ భూములు కొన్నారని ఆయన ఆరోపణలు గుప్పించారు. హరీశ్ భూములు కొన్నాక భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేశారని దుయ్యబట్టారు. రైతుల నుంచి చట్టబద్ధంగా భూములు కొన్నానని...

# రంగనాయక్‌సాగర్‌కు ఎప్పుడొస్తవ్ రేవంత్?

## నేను గుంట భూమి కూడా కబ్జా చేయలే

- రైతుల నుంచి నిబంధనల ప్రకారం కొన్నా
- రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- రైతులు, ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటం
- ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు
- రుణమాఫీ అమలులో సర్కార్ విఫలమైంది.



2లో



## విదేశీ విద్యకు సాయమందించండి

- డిప్యూటీ సీఎంకు పలువురు తల్లిదండ్రుల విజ్ఞప్తి
- వీలున్నంత త్వరగా నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చిన భట్టి
- జూనియర్ లెక్చరర్ల పోస్టింగులు ఇప్పించాలని అభ్యర్థన
- మంత్రితో ముఖాముఖిలో 300 దరఖాస్తులు

2లో

# 25 నుంచి పార్లమెంట్

న్యూఢిల్లీ: ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అదానీ అవినీతి అంశంపై వేడెక్కనున్నాయి. ఈ సమావేశాల్లో పెండింగ్‌లో ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు సహా మొత్తం 16 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఆగస్టులో సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ఉభయ సభల జాయింట్ కమిటీ అధ్యయనం కోసం పంపారు. శీతాకాల సమావేశం ప్రారంభమైన తొలివారం ఆఖరిరోజు ఈ నివేదిక సమర్పించాలని గతంలోనే నిర్ణయించారు. దీంతో వారు నివేదిక ఇచ్చిన అనంతరం బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశాలున్నాయి. ఒకే దేశం–ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికలపై రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఇదివరకే ఆమోదం తెలిపింది. అయితే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే కొత్త బిల్లుల జాబితాలో ఇది లేకపోయినప్పటికీ ఈ సమావేశంలోనే దీనిని కూడా ప్రవేశపెడతారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఐదు కొత్త బిల్లులలో కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ద ఇండియన్ పోర్ట్స్ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కో–ఆపరేటివ్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్రీయ సహకార విశ్వవిద్యాలయ బిల్లు, పంజాబ్ కోర్ట్స్ (సవరణ) బిల్లు ఉన్నాయి.

# హస్తినలో మొదలైన ఎన్నికల హడావుడి

న్యూఢిల్లీ: ప్రస్తుతం మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలు ముగియడంతో క్రమంగా వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఇప్పటికే తమ ఎన్నికల కసరత్తును బీజేపీ, ఆప్ పార్టీలు ముమ్మరం చేసి దాడి, ఎదురుదాడులను మొదలు పెట్టాయి. ఆప్ నేత కైలాశ్ గహ్లోత్ బీజేపీలో చేరిన తర్వాత రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావడానికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో ఢిల్లీ ప్రజలతో సంప్రదింపులు జరుపుతుండగా, మరోవైపు బీజేపీ తమ ఢిల్లీ నేతలను క్రియాశీలం చేసింది. గురువారం 11 మందితో ఆప్ తొలిజాబితాను సైతం విడుదల చేసింది. వచ్చే ఏడాది జరుగనున్న ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక, వ్యూహాల అమలులో ఆప్, బీజేపీలు పోటీ పడుతున్నాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాలతో పాటు మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ అరెస్టులపై తీవ్ర స్థాయిలో పోరాటం చేసిన బీజేపీ, అనంతరం సైతం ఏమాత్రం తగ్గకుండా అంతకంతకూ పెరుగుతున్న యమునా నది కాలుష్యం, పెరిగిన వాయు కాలుష్యం, తాగునీటి ఎద్దడి, ముంపు ప్రాంతాల్లో బాధితులకు అందని సహకారం వంటి అంశాలపై గడిచిన నాలుగు నెలలుగా తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై గడిచిన వారం రోజులుగా పోస్టర్ వార్‌తో పాటు వీధి పోరాటాలు చేస్తోంది. ఇక ఈడీ, సీబీఐ వంటి కేంద్ర సంస్థలను అడ్డుపెట్టుకొని బీజేపీ శిఖండి రాజకీయాలు చేస్తోందని ఆప్ ఎదురుదాడి చేస్తోంది. ప్రజా ప్రభుత్వానికి అధికారాలు ఇవ్వకుండా.. లెఫ్టినెంట్ గవర్నర్‌కు అసాధారాణ అధికారాలు కట్టబెట్టి, సమస్యలను జటిలం చేస్తోందని ఆప్ సైతం తీవ్ర స్థాయిలో స్పందిస్తోంది. ఈ పరిణామాలు ఓ పక్క జరుగుతున్న సమయంలోనే ఆప్ కీలక నేత, మాజీ మంత్రి కైలాశ గహ్లోత్ బీజేపీలో చేరారు. దీనికి బదులుగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝూని తన పార్టీలో చేర్చుకుంది ఆప్. ఈడీ కేసుల భయంతోనే గహ్లోత్ పార్టీ మారారని ఆప్ ఆరోపిస్తే, కేజ్రీవాల్‌కు రాజకీయ ఆశయాలు పెరగడం వల్లే ఆయన పార్టీ మారారని బీజేపీ ప్రత్యారోపణలకు దిగింది.

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశాం

అమరావతి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని.. వారి స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగపుత్రులందరికీ వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'మత్స్యకారుల సంక్షేమం కోసం మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రూ.3,767.48 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వేట నిషేధ సమయంలో దాదాపు 1,23,519 మత్స్యకార కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం. సబ్సిడీపై డీజిల్ అందించాం. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగపుత్రులందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు' అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# విదేశీ విద్యకు సాయమందించండి

హైదరాబాద్: తమ పిల్లలు చదువుకునేందుకు విదేశాలకు వెళ్లారని, వారికి అంబేడ్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద సాయమందించాలని పలువురు తల్లిదండ్రులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. గురువారం గాంధీభవన్‌లో 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన మల్లు భట్టి విక్రమార్కను సామాన్య ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. విదేశీ విద్యానిధి పథకం కింద పెద్ద చదువులు చదువుకునే విద్యార్థులకు ప్రజాప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పిన భట్టి.. వీలున్నంత త్వరగా ఆ నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. ' తన తల్లి బ్రెస్ట్ కేన్సర్‌తో బాధపడుతున్నారని, ఆమె ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకునేందుకు అవసరమైన సాయం అందించాలని ముహేుశ్ కోరగా, భట్టి వెంటనే స్పందించి ఇప్పటివరకు అయిన ఆస్పత్రి బిల్లులకు ఎల్‌ఓసీ ఇప్పించాలని తన పీఏను ఆదేశించారు. స్వయంగా తున నంబరు ఆ యువకుడికి ఇచ్చి ఎలాంటి సుముస్య ఉన్నా తనకు తెలియజేయాలని సూచించారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించి ఫలితాలు వచ్చిన తర్వాత కూడా తమకు పోస్టింగులు ఇవ్వలేదంటూ పెద్ద ఎత్తున నిరుద్యోగులు భట్టికి విజ్ఞప్తి చేయగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ' ట్రాన్స్‌కో, జెన్‌కోలలో ఖాళీగా ఉన్న డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, ఇంజనీర్ పోస్టులను వెంటనే భర్తీ చేయ' ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్ల కోసం పలువురు విజ్ఞప్తి చేశారు. మంత్రితో ముఖాముఖిలో భాగంగా మొత్తం 300 దరఖాస్తులు వచ్చాయి.

# వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయాల్లో గుసగుసల ప్రకంపనలు!

**వైస్ చాన్సలర్ - రిజిస్ట్రార్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా..! కన్వర్షన్ చేయడం ఏంటి..!!**

**వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం... ఆచార్య ఏఎన్ జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ నుండి విభజన జరిగిన తరువాత సరైన ప్రాతినిధ్యం వహించలేదు..!!**

**ఇలాగే ఉంటే వైయస్సార్ విశ్వవిద్యాలయం వ్యవస్థ దెబ్బతింటుందని..??**

**ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు..!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 21 జనసముద్రం న్యూస్ : ఆచార్య ఎన్ జి రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ గతంలో అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ (ఏ ఇ ఓ ) గా చేసే వ్యక్తికి ప్రభుత్వం నుండి ముదస్తు అనుమతి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా యూనివర్సిటీ బోర్డు ఆమోదానికి లోబడి ఉంటుందని కనబరచి జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ గా కన్వర్షన్ చేశారు. కన్వెర్ట్ చేసి దాదాపు 10 సంవత్సరాలు అయినా ఇంతవరకు యూనివర్సిటీ బోర్డుకు ఆ కన్వెర్షన్ కు సంబందించిన ప్రతిపాదన పెట్టలేదు. జూనియర్ అసిస్టెంట్ గా కన్వెర్ట్ అయిన ఉద్యోగి గతంలో అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ (ఏ ఇ ఓ ) క్యాడర్ లో 12 సంవత్సరాలు పూర్తి చేసినందుకు గాను యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ ఆఫీసర్ స్కేల్ పొందిఉన్నాడు. ఒక క్యాడర్లో అగ్రికల్చర్ ఆఫీసర్ క్యాడర్ స్కేల్ పొంది జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ గా కన్వెర్ట్ అయ్యి మళ్ళీ జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది సీనియర్ అసిస్టెంట్ క్యాడర్లో సెలక్షన్ గ్రేడ్ స్కేల్ స్కేల్ కూడా తీసుకున్నాడు. కాని నిబంధనలకు విరుద్ధంగా జరిగిన కన్వర్షన్ కు ఇంతవరకు యూనివర్సిటీ బోర్డు ఆమోదం గాని ప్రభుత్వ ధ్రువీకరణ (రాటిఫికేషన్) గాని లేదు 2023 వ సంవత్సరంలో ప్రభుత్వ ఆమోదించిన బోధనేతర ఉద్యోగుల సర్వీస్ రెగ్యులేషన్ ప్రకారం ఈ కన్వర్షన్ చెల్లదు అయినా ప్రస్తుత వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి కన్వర్షన్ చెయ్యాల్సిన అవసరం ఏంటని ఉద్యోగస్తులు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి విభజన జరిగిన తర్వాత నిబంధనలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇష్టారీతినా ఎవరికి నచ్చినట్లు వాళ్ళు చేస్తున్నారు అని ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే స్పందించాలని లేకుంటే ఇలాంటి చర్యల వల్ల యూనివర్సిటీ వ్యవస్థ దెబ్బతింటుందని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.





ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PUBLISHED BY AUTHORITY

NOTIFICATIONS BY GOVERNMENT

AGRICULTURE AND COOPERATION DEPARTMENT (H&S)

# హరీశ్‌రావు కొన్న భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ధరణిలో రికార్డు కోసం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లాలని చెబుతున్న హరీశ్‌రావు.. భూసేకరణ నోటిఫికేషన్ విషయాన్ని ఎందుకు ప్రస్తావించట్లేదని పొంగులేటి ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో పొంగులేటి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఒకసారి నోటిఫికేషన్ జారీ అయ్యాక దాన్ని రద్దు చేయలేరని.. గతంలో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ శివార్లలో భూసేకరణ కోసం జారీ చేసిన నోటిఫికేషన్ ఇప్పటికీ మనుగడలో ఉందని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆరెస్టు చేయట్లేదంటూ ప్రశ్నిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి.. అందుకు వీలుగా గవర్నర్ చేత అనుమతి ఇప్పించాలని సూచించారు. పక్కా ఆధారాలతోనే ముందుకు వెళ్తున్నామని, తొందరపడి ఏదో ఒకటి చేయాలన్న ఆలోచన తమకు లేదని మంత్రి చెప్పారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం అవుతాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ సమావేశాల్లో రికార్డ్స్ ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) చట్టాన్ని తీసుకొస్తామన్నారు. అలాగే కులగణన, రైతు రుణమాఫీ, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలను చర్చించే అవకాశం ఉందని చెప్పారు. డిసెంబర్ 9న అసెంబ్లీ సమావేశాల అనంతరం సచివాలయంలో తెలుగుతల్లి విగ్రహావిష్కరణ, సోనియాగాంధీ జన్మదిన వేడుకలతోపాటు బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వివరించారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌తో నాటి ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందంతోపాటు యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి జస్టిస్ మదన్ బి. లోకూర్ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి చర్చించనున్నట్లు సమాచారం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కాస్త అస్పష్టంగా ఉన్నాయని, వాటిపై స్పష్టత కోరుతున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. కేంద్రం నుంచి స్పష్టత వస్తే ఇందిరమ్మ ఇళ్లలో వేగం పెరుగుతుందన్నారు. ఒకసారి లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమైతే పథకం వేగం పుంజుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లోగా రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాల తర్వాత రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. మంత్రులుగా ఎవరెవరికి అవకాశం ఉంటుందన్న ప్రశ్నకు ఆయన నేరుగా స్పందించలేదు. తాను మంత్రిని మాత్రమేనని, మంత్రి పదవులు ఇప్పించే స్థాయిలో లేనని వ్యాఖ్యానించారు.

# రంగనాయక్‌సాగర్‌కు ఎప్పుడొస్తవ్ రేవంత్?

సంగారెడ్డి: 'రంగనాయక్ సాగర్‌లో గుంట ప్రభుత్వభూమిని గాని, ఇరిగేషన్ భూమిని గాని నేను కబ్జా చేయలేదు. నిబంధనల ప్రకారం రైతుల నుంచి 13 ఎకరాల పట్టాభూమి కొన్న. అంతే తప్ప గుంట ప్రభుత్వభూమి కూడా తీసుకోలేదు. తీసుకునే ఆలోచన కూడా నాకు లేదు, రాదు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. 'రైతులు ఏ భూమి అమ్మారో, ఏ మోకా అయితే చూపించారో దాని ప్రకారమే నేను కబ్జాలో ఉన్నా.. గుంట భూమి కూడా ఎక్కువలేదు' అని తేల్చిచెప్పారు. 'నాపై కబ్జా ఆరోపణలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రంగనాయక్ సాగర్ రావాలి. రేవంత్‌రెడ్డి సమక్షంలోనే నా భూమి సర్వే చేయిద్దాం. నేను అక్కడే ఉంటా.. రేవంత్‌రెడ్డీ.. రంగనాయక్ సాగర్ ఎప్పుడు వస్తావో చెప్పు' అని సవాల్ చేశారు. సంగారెడ్డి జిల్లా అందోలు మండలంలోని మనసాన్‌పల్లిలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై భూకబ్జా ఆరోపణలు చేసిన రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రంగనాయక్ సాగర్‌లో ఇరిగేషన్ భూమిని కబ్జా చేశానని తనపై రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. కబ్జాల చరిత్ర రేవంత్‌రెడ్డికి ఉన్నదని ధ్వజమెత్తారు. రంగనాయక్ సాగర్ దగ్గర రైతుల పట్టా పాస్‌పుస్తకాలు తీసుకుని, ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్లి 13 ఎకరాల పట్టా భూమిని నిబంధనల మేరకు తాను కొనుగోలు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తున్నందుకు తనను రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రుణమాఫీ అమలులో సర్కార్ విఫలమైందని, పిల్లలకు పురుగుల అన్నం, విషాహారం తినిపించటంతో దవాఖానల పాలవుతున్నారని రేవంత్‌రెడ్డిని నిలదీశానని, రేవంత్ అధికారంలోకి వచ్చాక 42 మంది పిల్లలు చనిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపితే తనను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

# అదానీపై అమెరికా అరెస్ట్ వారెంట్

ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లను దక్కించుకొనేందుకు ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ. 2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేసినట్టు అమెరికా ఎఫ్‌బీఐ తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు లబ్ధి పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆరోపించింది. ఈ లంచం సొమ్మును సేకరించడానికి బ్యాంకులు, పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపుచ్చే ప్రయత్నాలు చేసినట్టు తెలిపింది. అమెరికా ఫెడరల్ కోర్టులో అదానీకి సంబంధించి ముఖ్యంగా రెండు అభియోగాలు నమోదైనట్టు అంతర్జాతీయ పత్రిక రాయిటర్స్ వెల్లడించింది. అందులో ఒకటి.. తప్పుడు సమాచారం చూపించి 2 బిలియన్ డాలర్ల మేర రుణాలకు అర్జీ పెట్టడం కాగా రెండోది.. అంతర్జాతీయ ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపించి అమెరికాతో పాటు ఇతర దేశాల్లోని మదుపర్లకు 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను ఆఫర్ చేయడం. ఈ రెండు అభియోగాలపై న్యూయార్క్‌లోని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కోర్టు అదానీ సహా ఏడుగురికి నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిన కారణంగా గౌతమ్ అదానీ, సాగర్ అదానీతో పాటు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న అజురా పవర్ అనే కంపెనీకి కూడా ఇదే కేసులో తాము నోటీసులు పంపించినట్టు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్‌ఈసీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, ఈ కేసులో నిందితులు ఎఫ్‌బీఐ, ఎస్‌ఈసీ దర్యాప్తును అడ్డుకోవడానికి కుట్ర పన్నినట్టు కోర్టు ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం.

**ఎఫ్‌సీపీఏ చట్టం ఉల్లంఘన?!**

అదానీ గ్రూప్ తాజా వ్యవహారం అమెరికాలోని ఫారెన్ కరప్ట్ ప్రాక్టిసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) చట్టం ఉల్లంఘన కిందకే వస్తుందని అక్కడి న్యాయకోవిదులు చెప్తున్నారు. అమెరికా కంపెనీలు, వ్యక్తులు విదేశాల్లో అవినీతి పనుల్లో భాగం కాకుండా చూడటమే ఈ చట్టం లక్ష్యం. ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే అమెరికాలో తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు.

**నిరాధార ఆరోపణలు**

తమపై వచ్చిన ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది. అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవని, దీనిపై న్యాయపరంగానే ముందుకు వెళ్తామని వెల్లడించింది. దోషులుగా రుజువయ్యేవరకూ నిందితులను నిర్దోషులుగానే చూడాల్సి ఉంటుందని పేర్కొంది. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకొంటున్నట్టు ఉద్ఘాటించింది.అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్, ఎస్‌ఈసీ అభియోగాల నేపథ్యంలో.. అమెరికా డాలర్ డినామినేటెడ్ బాండ్ ఆఫరింగ్‌లో ముందుకు వెళ్లకూడదని నిర్ణయించుకొన్నట్టు అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ తెలిపింది. ఈ మేరకు ఈ విషయాన్ని గురువారం స్టాక్ మార్కెట్‌కు అందజేసిన ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ ఆఫర్ విలువ 600 మిలియన్ డాలర్లుగా ఉన్నట్టు పారిశ్రామిక నిపుణులు వెల్లడించారు. కాగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ 20 వేల కోట్ల ఎఫ్‌పీవోకు వెళ్లే సమయంలోనే జనవరి 25, 2023లో హిండెన్‌బర్గ్.. అదానీ గ్రూప్‌పై అవినీతి ఆరోపణలు చేయడం గమనార్హం. దీంతో ఆ ఎఫ్‌పీవోను కంపెనీ రద్దు చేసుకొంది.అదానీ గ్రూప్ అక్రమాలు నిజమేనని తేలితే ఎఫ్‌సీపీఏ చట్టం ప్రకారం.. గౌతమ్ అదానీకి ఐదేండ్ల జైలు శిక్షతో పాటు 2 మిలియన్ డాలర్ల జరిమానా విధించవచ్చు. ఈ మేరకు 2008నాటి సీమెన్స్ ఏజీ, 2012లో ఎలీలిల్లీ ఫార్మా కంపెనీ తదితర కేసులను నిపుణులు ఉదహరిస్తున్నారు.22 నెలల కిందట అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ గ్రూప్ కంపెనీల్లో స్టాక్ మ్యానిప్యులేషన్ జరిగినట్టు సంచలన ఆరోపణలు చేసింది. షెల్ కంపెనీలను సృష్టించి షేర్ ముఖ విలువలను పెంచారని అభియోగాలు నమోదు చేసింది. దీనిపై అమెరికాలోని బ్రూక్లిన్ జిల్లా కోర్టులో ఇంకా విచారణ కొనసాగుతున్నది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన కొందరు న్యాయవాదులకు సోలార్ ఎనర్జీ కాంట్రాక్టు టెండర్లలోనూ అక్రమాలు జరిగినట్టు అనుమానాలు వచ్చాయి. దీంతో వాళ్లు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది.

**అమెరికా జోక్యం ఎందుకు?**

ఎఫ్‌బీఐ తాజాగా పేర్కొన్న రెండు అభియోగాల్లో ఎనిమిది మంది కీలక నిందితుల్లో నలుగురికి అమెరికా పౌరసత్వం ఉన్నట్టు తెలుస్తున్నది. అంతేకాకుండా ఈ స్కామ్‌లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు కూడా ఉన్నాయి. ఎస్‌ఈసీ నోటీసులు జారీ చేసిన అజురా పవర్ కంపెనీ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీలో (ఎన్‌వైఎస్‌ఈ) లిస్ట్ అయ్యి ఉన్నది. ఈ క్రమంలోనే ఈ కేసు విచారణను అమెరికా కోర్టు ప్రారంభించింది.

# కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇన్సులిన్ కొరత

**రెండు నెలల నుండి గవర్నమెంట్ ఆసుపత్రికి రావడం.. ఇన్సులిన్ లేదని చెప్పడం**

**చార్జీలకు కూడా డబ్బులు లేక లబోదిబో మంటున్న షుగర్ పేషెంట్లు**

**మమ్మల్ని పట్టించుకోండి అయ్యా కలెక్టర్ వారు**






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 20 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణం నందు సామాజిక ఆరోగ్య కేంద్రం లో రెండు నెలలుగా మందులు ఇవ్వట్లేదని ఇన్సులిన్ కొరత చాలా ఎక్కువగా ఉందని,షుగర్ పేషెంట్లు ఎక్కువ కావడంతో పేద మరియు మధ్యతరగతి వారు ఔషధాలను కొనలేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు.ప్రభుత్వాలు మాత్రం గొప్పలు చెప్పుకుంటూ ప్రజా ఆరోగ్యాలు గాలికి వదిలేసాయి అన్నట్టుగా రోగులు తెలుపుతున్నారు. అయ్యా కలెక్టర్ వారు కోడూరు ఆస్పత్రి నందుడాక్టర్లు కూడా కొరతగా ఉందని,30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా మార్చాలని, అధికంగా వస్తున్న రోగులను దృష్టిలో ఉంచుకుని దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందుల కొరత లేకుండా చూడాలని రోగులు కోరుతున్నారు.. ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తుల మైన మాకు ఇన్సులిన్ తొందరగా అందించాలని ఆయా ప్రాంతాల నుంచి ఆటోలలో వచ్చి పోవడానికి వందలు రూపాయలు ఖర్చు అవుతున్నాయని మందులు కొరత లేకుండా చూడాలని ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జిల్లా కలెక్టర్ వారు మా మీద దయ చూపండి అయ్యా అంటూ షుగర్ పేషెంట్లు ప్రభుత్వ హాస్పిటల్ వద్ద రిపోర్టర్లుకు పేషెంట్లు చెప్పుకొచ్చారు...

# మునుపున్న ప్రభుత్వంలో.. "హౌసింగ్ డిపార్ట్మెంట్".. అడ్డగోలు చేతు వాటం

**చిట్వేల్ మండలంలో ఒక్క నాయకుడు ఇంటి కోసం..!! చాలామంది లబ్ధిదారులుబలి**

**ఎప్పుడో కట్టిన ఇండ్లు కోసం...!! అసిస్టెంట్ ఇంజనీర్ ని బిల్లులు పెట్టమని రాజకీయ నాయకులు ఒత్తిళ్లు చేయడం**

**హౌసింగ్ ఏఈ / డి ఈ/ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎం బుక్కులు రెడీ చేసి బిల్లులు పెట్టడం**

**95% లబ్ధిదారులకి కమ్మి / ఇసుక / సిమెంటు అసలే మాకు ఇవ్వలేదు, కొంత డబ్బులు మాత్రమే మా అకౌంట్ కి వచ్చాయి అంటూ వాపోయారు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 21 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని చిట్వేలు మండలం నాగవరం గ్రామపంచాయతీ లో హౌసింగ్ డిపార్ట్మెంట్ అడ్డగోలు బిల్లులు ఇవ్వడం వ్యవహరించినది.. గత పది నుండి 15 సంవత్సరాల ముందు కట్టిన ఇండ్లకు కూడా గత ప్రభుత్వంలో ధనవంతులకు బిల్లులు శాంక్షన్ చేసినది.. కానీ నిరుపేదలకు చెందవలసిన ఇంటి బిల్లులు మాత్రం, ఇల్లు నిర్మించుకోవడానికి గవర్నమెంట్ సహాయ నిధి కింద 1,50,000 రూపాయలు పేదలకు చెందకుండా ఉండడం ఎంత మాత్రం సబబు అంటున్న లబ్ధిదారులు వీరికి కమ్మి గాని ఇసుక గాని సిమెంట్ గాని మాకు ఇవ్వలేదు అంటూ చెప్పుకొచ్చారు గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల ముందు కట్టించుకున్న ఇండ్లకు కూడా హౌసింగ్ ఏఈ, డిఈ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఈ ముగ్గురు కలిసి పాత ఇండ్లకు కూడా ఏం బుక్కులు రెడీ చేసి బిల్లులు పెట్టడం జరిగింది... కానీ నిజంగా నిరుపేదలుగా ఉన్నవారికి గవర్నమెంట్ ద్వారా ఎలాంటి సహాయనిది అందలేదు మరి కొంతమంది కొత్తగా ఇల్లు నిర్మించుకున్నటువంటి వారికి కొంత అమౌంట్ మాత్రమే వారి అకౌంట్లో జమ కావడం జరిగింది. కానీ ఆ ఇల్లు కట్టుకున్నటువంటి వారికి ఎలాంటి మెటీరియల్ గవర్నమెంట్ ద్వారా అందించట్లేదు వీరికి అందవలసిన మెటీరియల్లో ఒక రాజకీయ వేత్తకు వెళ్లి ఉంటుందని అక్కడ ప్రజలు గుసగుసలు పడుతూ ఉండడం గమనార్హం...!! అసిస్టెంట్ ఇంజనీర్ మాత్రం మునుపున్న రాజకీయ ఒత్తుల వల్ల ఎప్పుడో కట్టిన ఇండ్లకు కూడా బిల్లులు చేయవలసి వచ్చింది, అంటూ విలేకరుల వద్ద మాపోయాడు. ఒక్కరి ఇల్లు కోసం ఇంత మంది లబ్ధిదారులు నోరు కొడతారా అంటూ గ్రామాలలో ప్రజలు లబ్ధి లబ్ధిదారులు గుసగుసలు పడుతూ ఉన్నారని వినికిడి. కానీ లబ్ధిదారులు మాత్రం ఆ మెటీరియల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమ్ముకున్నాడని అనుకుంటూ ఉన్నారని అక్కడక్కడ అపోహాలు వినిపిస్తున్నాయి..మిగిలిన పూర్తి వివరాలుతో మరుసటి సంచికలో వివరించడం జరుగుతుంది. అంతవరకు వేచి చూద్దాం.

### చల్లా. జయరామిరెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం చలికాలం సందర్భంగా పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ, మరియు గొప్ప అన్నదానం



రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 21 నేడు 21-11-2024 గురువారం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామం గ్రామ పెద్దలు గౌరవనీయులు కీర్తిశేషులు చల్లా .జయరామిరెడ్డి, కీర్తి శేషులు చల్లా రామకృష్ణారెడ్డి, అన్నదమ్ముల జ్ఞాపకార్థం చల్లా .రామకృష్ణారెడ్డి కుమారుడు చల్ల రాజమోహన్ రెడ్డి, చల్లా మధుశ్రీ దంపతులు నేడు జీవనజ్యోతి ఆనంద నిలయం అన్న సమర్పణ ఆలయం నందు పేద కుటుంబాల మహిళలకు దుప్పట్లు పంపిణీ అనంతరం గొప్ప అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12:30 నుండి మూడు గంటల వరకు కొనసాగినదని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య, పబ్లిసిటీ అడ్వైజర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి దాతలు చల్లా. రాజమోహన్ రెడ్డి, చల్లా.మధుశ్రీ దంపతుల కుటుంబం. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రానిక్ మీడియా అండ్ ప్రింట్ మీడియా బృందానికి ప్రత్యేక ఆహ్వానం తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఇలాగే అన్నదానం జరిపించాలని అనుకున్న దాతలు ఎవరైనా ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755, 9014184279, 9030068619.



### శ్రీ అయ్యప్పస్వామి నూతన ఆలయంనకు 50వేల రూపాయలు విరాళం సమర్పించిన ఓగిరెడ్డి బ్రదర్స్

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, నవంబర్:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి స్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది.ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బలభద్రపురం గ్రామానికి చెందిన ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీమతి వరలక్ష్మీ దంపతుల కుమారులు హరికేశవరెడ్డి శ్రీమతి సత్యవతి దంపతులు సుధాకర్ రెడ్డి శ్రీమతి నాగాదీపిక దంపతులు ఆలయ నిర్మాణం నిమిత్తం 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు అని వారికి వారి కుటుంబానికి ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామి వారిని కోరుకంటున్నాము అని.వారికి వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలితజేశారు.అలాగే విరాళాలు ఇచ్చే భక్తులు కమిటీ వారికి అందజేసి కమిటివారికి సహకరించి ఆలయ అభివృద్ధి కి తోడ్పడాలని కోరుతున్నారు..



### కార్తీక గురువారం సందర్భంగా కీర్తిశేషులు రాము జ్ఞాపకార్థం వారి భార్య అక్కమ్మ చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..27వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక గురువారం సందర్భంగా సలుమురి రాము జ్ఞాపకార్థం వారి భార్య అక్కమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, సలుమురి అక్కమ్మ మరియు వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....



### ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

వెల్దండ,నవంబర్,22( జనసముద్రం న్యూస్) ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా గురువారం, వెల్దండ మండల కేంద్రంలోని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మత్స్య కార జెండాను ఎగర వేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య మండలాధ్యక్షులు మల్లేష్ మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. మత్స్య కారులకు ప్రపంచ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ముది రాజ్ మహా సభ సీనియర్ నాయకులు కాసా రపు వెంక టయ్య లింగం కృష్ణా ముది రాజ్ బయ్య మల్ల య్య బాల రాజ్ రామకృష్ణ కృష్ణమూర్తి నిరంజన్ రామచంద్ర మల్లేష్ దేవేందర్ బాలకృష్ణ గోపాల్ శ్రీనివాస్ యాదయ్య గణేష్,కుమార్ శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### గుండెపోటు తో వ్యక్తి మృతి

జనసముద్రంన్యూస్, నవంబర్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. గుండెపోటు తో వ్యక్తి మరణించిన సంఘటన వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ లో గల శివలింగాపురం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన మాగంటి మంగయ్య పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లారు. కాసేపటికి గుండెపోటు రావడంతో ఇంట్లో ఉన్న భార్యకి ఫోన్ చేసి విషయం తెలుపగా ఆమె హుటాహుటిన కొంతమంది గ్రామస్తుల్ని తీసుకొని సంఘటన స్థలానికి చేరుకునే లోపే చనిపోయి ఉన్నాడు. దీంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.



### అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణనికి 15 బస్తాలు సిమెంట్ విరాళం ఇచ్చిన రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన రాయచోటి మండల అధ్యక్షులు జయరాం చిన్నారి ప్రదీప్

రాయచోటి జనసముద్ర దినపత్రిక నవంబర్,21అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని సుద్దలగుట్ట నందు అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణనికి ఆలయ కమిటీ సభ్యులు కలిపి ఆలయన్ని నిర్మించాలని సంకల్పించారు వారి సంకల్పానికి తోడుగా రాయచోటి నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన రాయచోటి మండల అధ్యక్షులు జయరాం చిన్నారి %డ% ప్రదీప్ 15 బస్తాలు సిమెంట్ నిర్మాణనికి విరాళం గా ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలిపి దుశ్యాలు వాతో సత్కరించారు .ఈ సందర్భంగా దేవాలయాలు భక్తి భావానికి మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక జీవనానికి మతసామరస్యాలకు ప్రతీక అని జయరామ చిన్నారి తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం అవసరమని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రదీప్ ,బుల్లెట్ విజయ్, రెడ్డి ప్రసాద్ నాయుడు, దినేష్,వాక చరణ్, నాగేంద్ర, రామశ్రీనివాస్, వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




### రాజంపేట సమీపంలో 8ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఇద్దరు అరెస్టు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 21 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని ఎస్ఆర్ పాలెం సెక్షన్ లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు ముద్దాయిలను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో కడప సబ్ కంట్రోల్ లోని ఆర్ఐ ఎం చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్, ఎఫ్ బీఓ జి.కిరణ్ కుమార్ తో కలసి అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని ఎస్ఆర్ పాలెం సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. రోళ్లమడుగు బీట్ వద్ద ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తున్న వారిని చుట్టుముట్టారు. వారిలో కొందరు పారిపోగా ఇద్దరు పట్టుబడ్డారు. వారిని తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వారి నుంచి 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




### లయన్స్ క్లబ్ అఫ్ రాయచోటి టౌన్ అధ్వర్యంలో బహుమతులు అందజేత

**ప్రతి విద్యార్థిని,విద్యార్థులు లక్షణ సాధన తో ముందుకెళ్లాలి...అన్నమయ్య జిల్లా విద్యాధికారి కె. సుబ్రమణ్యం**

**లయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి... ట్రాఫిక్ సి.ఐ విశ్వనాథరెడ్డి**

రాయచోటి - జనసముద్రం న్యూస్ నవంబర్,21 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా పట్టణంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి స్వామి గారి ఆర్థిక సాయంతో అందజేయడం జరిగిందని జోన్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలియజేశారు.అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విద్యాధికారి కె.సుబ్రహ్మణ్యంట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా డైట్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి స్వామి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర స్వామి, డైట్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, లెక్చలర్స్ శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, నాగరాజా, అసదుల్లా, రెడ్డయ్య, జై భరత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## శివుని గుట్టకు రహదారి కి భూమి పూజ చేసిన మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,నవంబర్,22(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలో ని శివుని గుట్ట మీద వెలసిన శివయ్య దర్శనానికి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భక్తుల విన్నపం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మార్గానికి గురువారం వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి తో కలిసి వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పురాతనమైన దేవాలయానికి సరైన మార్గం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తీసుకురావడంతో భక్తుల సౌకర్యార్థం వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు,కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మసిగుండ్ల వెంకటేష్.,వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ,గుద్దటి కిష్టాల్. పురుషోత్త%శీ%చారి, మారేపెల్లి శ్రీను, కొత్తపేట శేఖర్, దాసరి మహేష్, బాదేపెల్లి రామకృష్ణ, ఉడుత పరమేష్, డేవిడ్, మట్ట శేఖర్, మట్ట శ్రీను, అన్యపు రామస్వామి, తుంగ శ్రీను, వద్దే రామస్వామి, పుట్ట శివ, విక్రమ్, గంగపురం శేఖర్, భరత్, పాల్గొనడం జరిగింది



## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఆవాస్ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో

జన సముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి )

స్థానిక పామిడి మండలంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచనల మేరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఆవాస్ దివాస్ అవగాహన కార్యక్రమంలో పామిడి మండలం ఎద్దులపల్లి జీపీలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీఓ తేజోష్ణ గ్రామ సచివాలయ, సిబ్బంది ఎద్దులపల్లి గ్రామ సర్పంచ్ హౌసింగ్ ఏఈ మారుతి ప్రసాద్ గ్రామ సచివాలయ సిబ్బంది హౌసింగ్ లబ్ధిదారులు, డబ్ల్యూఐలు లబ్ధిదారులతో పాటు పాల్గొన్నారు.

## చిట్వేలి రాపూరు రోడ్డు గట్టుమీద పల్లి వద్ద రోడ్డు ప్రమాదం ఒకరు మృతి మరొకరు పరిస్థితి విషమం



అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలి రాపూరు రోడ్డు గట్టుమీద పల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి వెనకనున్న వ్యక్తులు క్రింద పడగా చిట్వేలినుండి వస్తున్న లారీ క్రింద బడిన మహిళ తల పైభాగం ఎక్కడంతో పెంచలమ్మ రాసపల్లి ఎస్టీ కాలనీ అక్కడికక్కడే మృతి చెందింది మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటన జరిగిన వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల వ్యక్తులు వచ్చారు వెంటనే 108 వాహనం కూడా అక్కడికి రావడం ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకుపోవడం జరిగింది చిట్వేలి పోలీసులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## మంగంపేట కాపుపల్లె లో అంగరంగ వైభవంగా పడిపూజ కార్యక్రమం చేసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

రాజంపేట టౌన్ జన సముద్రం న్యూస్ నవంబర్ 21 ఆంధ్రప్రదేశ్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంఓబులవారిపల్లి మండలం కాపుపల్లి లో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజను వైభవంగా చేసిన భరత్ కుమార్ రెడ్డి ఈ పడిపూజ కార్యక్రమానికి రైల్వే కోడూరు గురుస్వామి అదునుకోట నరసింహులు స్వామి రావడం జరిగినది అంతేకాకుండా ఈ పడిపూజ కార్యక్రమంలో మండలంలోని పలు ప్రాంతాల నుంచి అయ్యప్పస్వామి భక్తులు మరియు సామాన్య ప్రజలు రావడం జరిగినదని పాటలతో కాపుపల్లిలో హెూరెక్కిపోయిందని అంతేకాకుండా పడిపూజ కార్యక్రమం అనంతరం అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరిగినదని ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తల్లె0 భరత్ కుమార్ రెడ్డి మీడియా వారికి తెలిపారు.



## బంగారు వెండి దొంగల అరెస్ట్ 24 లక్షల విలువైన సామాగ్రి పట్టివేత

సుండుపల్లి- జనసముద్రం న్యూస్ నవంబర్,21

అన్నమయ్య జిల్లా లి సుండుపల్లి.. ఇటీవల అన్నమయ్య జిల్లాలో జరిగిన వరస చోరీలలో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 24 లక్షల విలువైన బంగారు వెండి నగలను పట్టుకున్నట్లు డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. వీరిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును చేదించిన రాయచోటి సీఐ లు వరప్రసాద్, చంద్రశేఖర్ సుండుపల్లె ఎస్సై శ్రీనివాసులు, ఎస్సై రామకృష్ణారెడ్డి మరియు సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారని తెలిపారు. ముద్దాయిలు గుమ్మాల వెంకటసుబ్బయ్య అట్లూరు మండలానికి చెందిన వాడిగా, కోర్ల కుమార్ రాజంపేట చెందినవాడిగా గుర్తించామని వారి నుండి మరిన్ని వివరాలు సేకరించుతున్నామని తెలిపారు. ముద్దాయిలను కోర్టు ముందు హాజరు పరుస్తామని డిఎస్పికృష్ణమోహన్ తెలిపారు.

## నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి : గుజ్జుల పాపిరెడ్డి



జనసముద్రం న్యూస్, నవంబర్ 21, వెల్దుర్తి మండలం. నియోజకవర్గంలో మరియు మండాది గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా నందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండాది గ్రామ వాస్తవ్యులైన వెల్దుర్తి మండలం టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి అన్నారు. ఈయన మండాది గ్రామంలో తాగునీటి విషయమై పైపులైన్లు మరియు సైడ్ కాలువలు, రోడ్ల మరమ్మతులు లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆదాయం లేని రాష్ట్రంగా ఉన్నప్పటికీ వృద్ధాప్య పింఛన్లు 3000 నుంచి 4000 చేసిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వాలంటీర్లతో పని లేకుండా ప్రతినెల వృద్ధాప్య పింఛన్లు వికలాంగులు పింఛన్లు ఒకటి రెండు రోజుల్లోనే సచివాలయం ఉద్యోగుల చేత అందిస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. మండాది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ తయారు చేయించి గ్రామంలోనికి నీటిని నడిపిస్తున్నారని ఆ గ్రామస్తులు చెప్పటం జరిగింది. ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రాకతో ప్రశాంతమైన వాతావరణం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాలనలో మరెన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగి రాష్ట్రం ముందుకు సాగుతుందని గుజ్జుల పాపిరెడ్డి అన్నారు.

## సిఎం చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర ప్రతినిధి జనసముద్రం దినపత్రిక, నవంబర్ 21, మడకశిర మండల పరిధిలోని ఆర్ . అనంతపురం గ్రామ సమీపంలో మందుగుండు, పిరం గుల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం శుభవార్త తెలపడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత కరువైన ప్రాంతం మడకశిర నియోజకవర్గం కరువు కాటకాలకు నిలయమైన, మారుమూల ప్రాంతం, కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిరలో మందు గుండు , పిరంగుల పరిశ్రమ ఏర్పాటుకు మొదటి దశగా రూ 1500 కోట్లు పెట్టుబడికి ప్రభుత్వం తెలిపిందన్నారు . నియోజకవర్గంలో ఎన్నికల్లో ప్రజలకు ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో లో భాగంగా ఇచ్చిన హామీలో విడతలవారీగా ఒక్కొక్కటే టిడిపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ శుభ సందర్భంలో సిఎం చంద్రబాబుకు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు కు మడకశిర నియోజకవర్గ ప్రజలుఎంతగానో రుణపడి ఉంటామన్నారు.



## ఘనంగా ముగిసిన 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి

చిట్వేల్ నవంబర్ 21 జనసముద్రం చిట్వేలి మండల కేంద్రంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈరోజు పద్మావతి స్కూల్ విద్యార్థి విద్యార్థులకు తొమ్మిదో తరగతి పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం కలుగు చేయడం జరిగినది పద్మావతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిని గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తన మేధస్సును పెంచుకోవాలని గ్రంథాలయాల్లో వివిధ రకాల పుస్తకములు మాస పత్రికలు దినపత్రికలు కాంపిటేషన్ ఎగ్జామ్ కు సంబంధించిన బుక్ మంచి కథల పుస్తకాలు జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు ఇంకా చాలా రకాల బుక్స్ గ్రంథాలయము నందు లభించును కనుక ప్రతి విద్యార్థి తప్పకుండా సెలవ దినాల్లోనైనా తమకు టైం దొరికినప్పుడైనా గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదవాలని జ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సాయంకాలం విలేకరు రాము ఆ స్కూలు టీచర్లు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని గ్రంథ పాలకుడు శ్రీనివాసులు నిర్వహించారు

## టీఎస్ యూటీఎఫ్ గంగారం మండల కమిటీ ఎన్నిక




మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం నవంబర్ 21 ఈ రోజు ఏ హెచ్ ఎస్ బాయ్స్ కోత్తగూడ లో టీ ఎస్ యూటిఫ్ గంగారం మండల శాఖాను ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులుగా మల్కా%శీ% వీరాస్వామి గారు ముఖ్య అతిథిగా వ్యవహరించారు.నూతన కమిటీ అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్.ప్రధాన కార్యదర్శి గా సువర్ణపాక సమ్మయ్య. ఉపాధ్యక్షులుగా చింత శ్రీనివాస్.వట్టం అనుష. కోశాధికారి బానోత్ వీరలాల్.కార్యదర్శులుగా జి.అరుణ.బి.లలితాదేవి. వై.ప్రశాంత్.ఆడిట్ కమిటీ. మలకం వీరాస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. .ఈ సందర్భంగా మలకం వీరాస్వామి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టీ ఎస్ యూటీఎఫ్ అని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీ ఎస్ యూటీఎఫ్ నుండి బరిలో దిగుతున్న నర్సిరెడ్డి నీ మరోసారి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈసం నరసింహారావు. ఇర్ప నారాయణ. కె.రాధిక. జెజ్జరి శివ కృష్ణ. పి.కొమురయ్య.తదితరులు పాల్గొన్నారు.



## జి.కొట్టాల దళితులకు, ఇల్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మార్వో ని కోరిన ఎమ్మార్పీఎస్ఎస్.జిల్లా నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 21 ( పామిడి ) స్థానిక పామిడి మండల, ఎమ్మార్పీఎస్ఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో జి కొట్టాల గ్రామం లో ఉండే దళితులకు ఇల్లు పట్టాలు ఇల్లు మంజూరు చేయాలని దళితులకు ప్రజలకు ఇల్లు లేకపోవడం వల్ల వలస పోతూ జీవనోపాధి సాగిస్తున్నారు ప్రజలకు ఇల్లు లేకపోవడం వల్ల ఉమ్మడి కుటుంబాలు పెరిగి ఇళ్లతో చాలా ఇబ్బంది పడుతూ చాలాసార్లు అర్జీలు పెట్టిన గత ప్రభుత్వంలో స్పందించలేదు ఈసారైనా టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇల్లు లేని వారికి ఇల్లు కేటాయించి పేదలను ఆదుకోవాలని ప్రభుత్వము అధికారులు ఈ సమస్యని వెంటనే స్పందించి పామిడి తహసిల్దార్ శ్రీధర్ మూర్తి వినతిపత్రం ద్వారా కోరడమైనది. ఆయన వెంటనే ఈ సమస్యని పరిష్కరించి తగు చర్యలు తీసుకుని గ్రామంలో సర్వే చేసి సమస్యని పరిష్కారిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు చలపతి,జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, ఎమ్మార్పీఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న, ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ఎస్ కార్యదర్శి శంకర్, ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు యూత్ అరవింద్, కార్ కార్యవర్గ సభ్యులు కె. సురేష్ బాబు, అశోక్, రమేష్ పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి : గుజ్జుల పాపిరెడ్డి

జనసముద్రం న్యూస్, నవంబర్ 21, వెల్దుర్తి మండలం.

నియోజకవర్గంలో మరియు మండాది గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నలకొల్పిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండాది గ్రామ వాస్తవ్యులైన వెల్దుర్తి మండలం టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి అన్నారు. ఈయన మండాది గ్రామంలో తాగునీటి విషయమై పైపులైన్లు మరియు సైడ్ కాలువలు, రోడ్ల మరమ్మతులు లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆదాయం లేని రాష్ట్రంగా ఉన్నప్పటికీ వృద్ధాప్య పింఛన్లు 3000 నుంచి 4000 చేసిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వాలంటీర్లతో పని లేకుండా ప్రతినెల వృద్ధాప్య పింఛన్లు వికలాంగులు పింఛన్లు ఒకటి రెండు రోజుల్లోనే సచివాలయం ఉద్యోగుల చేత అందిస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. మండాది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ తయారు చేయించి గ్రామంలోనికి నీటిని నడిపిస్తున్నారని ఆ గ్రామస్తులు చెప్పటం జరిగింది. ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రాకతో ప్రశాంతమైన వాతావరణం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాలనలో మరెన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగి రాష్ట్రం ముందుకు సాగుతుందని గుజ్జుల పాపిరెడ్డి అన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయ సమాచారం ఉండకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి కారణం.

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 21)

హుజురాబాద్ మండల కేంద్రంలో డివిజన్ కేంద్రమైనటువంటి, హుజురాబాద్ పంచాయతి రాజ్ డివిజన్ ఆఫీసులో, ప్రభుత్వ అధికారి ప్రభుత్వ ఆఫీసులో పనిచేసే సిబ్బందికి ఫోన్ నెంబర్ చెప్పకపోవడం చాలా దురదృష్టకరం, అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ ఆరోపించారు. హుజురాబాద్ డివిజన్ కేంద్రమైనటువంటి హుజురాబాద్ మండల కేంద్రంలో వివిధ మండల కార్యాలయాల్లో, ఆ కార్యాలయంలో పనిచేసే అధికారుల హెూదా పేర్లు మరియు ఫోన్ నెంబర్లు ప్రజలకు, వివిధ సమస్యలపై వచ్చే, ప్రజా సంఘాలు, పార్టీల నాయకులకు, సమాచారం నిమిత్తం, కార్యాలయంలో బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, వలన కార్యాలయాలలో కి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడున్నటువంటి సిబ్బందిని సమాచారం అడుగుతే, సార్లు మాకు నెంబర్లు ఇవ్వలేదు, అని సమాచారం ఇస్తున్నారు. అధికారులు డ్యూటీలకు వచ్చి ఆయా సంబంధిత కార్యాలయంలో రిజిస్టర్లో సంతకాలు పెట్టి వెళ్లకుండా, సైట్ల మీదికి వెళ్లారని చెప్పడం, అధికారి ఫోన్ నెంబర్లను గోప్యాంగ్ ఉంచడం. ఇది ఎంతవరకు సమంజసమని, ప్రజలు వివిధ రూపాలలో చెల్లించే పన్నులతో ఈ ప్రభుత్వ అధికారులకు వేతనాలు పొందుతున్నప్పటికీ, ప్రభుత్వ కార్యాలయం అంటేనే ప్రజలకు సేవలు అందించే కార్యాలయంలో, వారి ఫోన్ నెంబర్లు ,పేర్లు హెూదా తెలియ పరుచుకోకుంటే వారు ఎవరి కోసం పని చేస్తున్నారని, ఆయన ప్రశ్నించారు? ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకొని, సమాచారం ఏర్పాటు చేయకపోతే, జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, కదిరె రమేష్, కొంకట చంద్రయ్య, దాట్ల రత్నాకర్, లు పాల్గొన్నారు.



## చేల్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 21) హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథిగా గౌరవ శ్రీ పద్మ సాయి శ్రీ జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ అడిషనల్ కోర్టు హుజురాబాద్ హాజరై మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులకు వారికి జరిగే ఇబ్బందులను గూర్చి వారి హక్కుల కొరకై భారత రాజ్యాంగంలో ఫోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్, బాల్యవివాహాలు, మోటార్ యాక్ట్ లపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను మరియు ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రోడ్డుపై ఇంటి నుంచి స్కూలుకు స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో మోటార్ యాక్ట్ చట్టాన్ని ఎలా నడుచుకోవాలో వివాహాలను అరికట్టాలి అనగా 18 సంవత్సరాలు నిండిన పురుషులు లకు స్త్రీలకు మాత్రమే 21 సంవత్సరము నిండిన వారికీ వివాహము చేయాలి నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. పైన చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తించినచో నేరంగా పరిగణించి చట్టరీత్యా చర్య తీసుకోబడునని మెజిస్ట్రేట్ వివరించారు. ఈ యొక్క సదస్సులో జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ప్యానల్ అడ్వకేట్ అధిపతి అరుణ్ కుమార్, ఏ ఎస్ ఐ సత్యనారాయణ. మరియు లీగల్ సెల్ శైలజ,స్వరూప, హుజురాబాద్ మండలం లీగల్ అడ్వైజర్ మంతెన తిరుపతి ,సంధ్యల వెంకన్న , చల్లూరి రాజు, పులుగు లత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ఃు

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ ఎడ్ల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ భువనగిరి మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివనంద్వడాయి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి సుమన్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు కోట మాధవి గంగయ్య ఈ కార్యక్రమంలో జిట్టా చిన్నస్వామి జిట్టా మల్లయ్య33,000 రూపాయలుకోట వెంకటేష్ కోట చంద్రశేఖర్ 25000 రూపాయలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టార న్నారు. అనంతరం కాంటీన్ లో చేసిన పదార్థాలను కొనుగోలు చేసి అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,డిఆర్డిఓ నాగిరెడ్డి, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

అశ్వారావుపేట జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో వినాయకపురం గ్రామంలో శ్రీ చిలకడగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా జి ఉదయ రాఘవేంద్ర ఉపాధ్యక్షులుగా కూనా చిన్నారావు. కోశాధికారిగా చిన్నంశెట్టి వెంకట నాగబాబు కార్యదర్శిగా కూన దుర్గారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఉదయ రాఘవేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారిదల జర్నలిస్టులు పనిచేయాలని కొంతమంది విలేకరుల ముసుగులో వాళ్ళ వ్యాపారాల స్వలాభం కోసం మేము విలేకరులమంటూ విలేకరుల వృత్తిని భ్రష్టు పట్టిస్తున్నారని కలం అంటే ఒక ఆయుధం లాంటిదని ఎలాంటి రాజకీయ స్వలాభాలకు లొంగకుండా తన వృత్తిని ధైర్యంగా ప్రజలకు ఉపయోగపడేలా ప్రతి విలేకరు పనిచేయాలని అన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల బాధలను గుర్తించి వాళ్లకు రావలసిన ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ నవీన్ కుమార్. మడకం వెంకన్న బాబు. ఉదయ్ కుమార్. మధుప్రశాంత్. రాము. శివశంకర్ గన్నవరపు రాజారావు. ఆకుల శ్రీను. దాది చంటి. తదితరులు పాల్గొన్నారు,

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గా కేకే

### నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 21 మహబూబాబాద్. పట్టణ పరిధిలోజాతీయ బీసి సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గా తెలంగాణ ఉద్యమకారుడు కమ్మగాని కృష్ణమూర్తి నియమితులయ్యారు. గురువారంనాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రం బీసీ కాలనీలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సభ్యుల హర్షద్వానాలా మధ్య ఈ నియామకం జరిగింది. ఈసందర్భగంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమం, జిల్లా ఉద్యమాల్లో కీలక భూమిక పోషించిన కేకేకు బీసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే శక్తి ఉందన్నాడు. విద్యావంతునిగా పిల్లలకు ఓనమాలు దిద్దిస్తూనే సమాజంలోని అసమానతలపై పోరాడుతున్న కేకే యువతకు స్ఫూర్తిగా నిలిచాడన్నారు. బీసి నేతగా మహబూబాబాద్ జిల్లాలోని బీసీల అభివృద్ధికి అభ్యున్నతికి కేకే మరిన్ని సేవలను అందించాలని కోరారు. జిల్లా కోఆర్డినేటర్ భాద్యతలు చేపట్టిన కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నాడు. నన్ను నియమించిన శంతన్ రామరాజూకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కాగా మహబూబాబాద్ జిల్లా బీసి సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గా ఎన్నికైన కమ్మగాని కృష్ణమూర్తిని పలువురు బీసీ నేతలు అభినందించారు. అభి నందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, ఏనుగుతల ఉప్పలయ్య, బిక్కి వెంకటేశ్వర్లు, గుంజె హన్మంతు, గంధసిరి వేణు, గంగాధరి బాలరాజు, రెడీన్ లక్ష్మణ్, పాత్రికేయులు దొంతు పురుషోత్తం, నాల్ల అవేత్ కుమార్, కొండి సాయికిరణ్ నేత వున్నారు.

## సిపిఆర్ తో మహిళ ప్రాణాలు కాపాడినందుకు వాకర్స్ సభ్యులందరూ అతనిని అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 21

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఓ మహిళ కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేయగా చుట్టుపక్కల వారు (100) పోలీసు వారికి డయల్ చేయగా ఆన్ డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ కుంజా రాంబాబు హుటాహుటిన మహిళ ఇంటికి చేరుకొని తలుపులు వేసి ఉండగా ప్రాణం కాపాడడం కోసం తలుపులు గడ్డ పారతో తీసి ఉరివేసుకున్న మహిళను క్రిందికి తీసి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను సిపిఆర్ చేసి ఊపిరి తెప్పించాడు. విధి నిర్వహణలో భాగంగా మహిళ ప్రాణాన్ని కాపాడిన కు0జా రాంబాబు మహబూబాబాద్ కాళోజి వాకర్ అసోసియేషన్ సభ్యుడు.స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం అతని విధి నిర్వహణలో సిపిఆర్ తో మహిళ ప్రాణాలు కాపాడినందుకు వాకర్స్ సభ్యులందరూ అతనిని అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్లు వారి సేవలను కొనియాడారు. పై కార్యక్రమంలో మద్దెర్ల రాజన్న, పూజారి వెంకటేశ్వర్లు, మాచర్ల సుధాకర్, పులి దామోదర్, మేడ వెంకట్, డోలి జగదీష్, ఆవునూర్ రవి, బిక్షం, శ్రీనివాస్ రెడ్డి,



సత్యం, దనసరి పగ డయ్య, దేవ్ సింగ్, మూడు మోహన్, సంధ వెంకన్న ,బద్రు, నరసింహారావు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తి,పాపభీతి,పాల నా సమర్థతలు ఉన్నవారినే ధర్మకర్తలుగా నియమించండి.

జన సముద్రం నవంబర్ 21 బ్యూరో చీఫ్ టిజి ఎపి సుమారు గత పుష్కర కాలంగా పాలక మండలి నియమించక పోవడం వల్ల, అధికారులు, మధ్య దళారీల పెత్తనంగా నడుస్తున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి ట్రస్ట్ బోర్డు నియామకం జరుగుతోందన్న వార్తలు గుప్పు మనడంతో ధర్మకర్తలుగా నియామకం పొందడానికి ఆశావహుల సంఖ్య అధికమవుతోంది. భద్రాచలం రామాలయంచరిత్ర ప్రసిద్ధి చెందిన ఆలయం కావడంతో, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ధర్మ కర్తల పదవి ఆశించే వారి సంఖ్య అధికంగానే కనిపిస్తోంది. భద్రాచలం పట్టణం నుండి కూడా ఇద్దరు ముగ్గురు ట్రస్టు బోర్డు మెంబర్ల పదవి కోసం ఎదురుచూస్తున్నారు. భక్త రామదాసు గారి త్యాగంతో నిర్మించబడిన భద్రాచలం రామాలయ చరిత్రను, క్షేత్ర పవిత్రతను, విశిష్టతను, క్షేత్రమహత్యాన్ని, చివరకు సీతారాముల గోత్ర ప్రవరలను కూడా మార్పులు చేయాలని చూస్తు, రామాలయంలో తిష్ట వేసి,స్వామివారికి అపచారం చేస్తున్న ప్రబుద్ధులు కొందరు రామాలయంలో ఎల్లప్పుడూ తాము చెప్పిందే శాసనంగా నడవాలనే అభిప్రాయంతో రాజధానిలో తమకు సహకరించే శక్తుల ద్వారా తమ శిష్యులనే చైర్మన్గా నియమింప చేసుకుని భద్రాచలం రామాలయంలో తమ ఇష్టారాజ్యం నడపడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలియ వస్తోంది. సుమారు 400 వందల సంవత్సరాల కు పైగా చరిత్ర కలిగి దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాద్రి దివ్య క్షేత్రానికి దైవం పట్ల విశ్వాసం క్షేత్ర అభివృద్ధి కి కృషి చేయగల సమర్థత ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమించాలని భక్తులు కోరుతుండగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన



త్రిమూర్తులు అనగా ముగ్గురు మంత్రివర్యుల పర్యవేక్షణలో కేవలం సమర్థులైన ధర్మకర్తలను మాత్రం నియమి%శీ%చి నట్లయితే భద్రాచలం దివ్య క్షేత్రం అన్ని విధాలుగా అభివృద్ధి దిశ వైపు పరుగులు పెడుతుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## గురుకుల పాఠశాలలో బియ్యం మార్చాలి

**అనారోగ్యానికి గురవుతున్న విద్యార్థులు**

**అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు నూతన భావాలు నిర్మించాలి.**

**సైదాపూర్, వీణవంక గురుకుల పాఠశాలలను సందర్శించిన విద్యార్థి సంఘాలు**




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 21) హుజురాబాద్ మండల కేంద్రంలో ఉన్న సైదాపూర్ వీణవంక గురుకుల పాఠశాలలను గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్, ఏఐ ఎఫ్ డి ఎస్ ఉమ్మడి కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ లు పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో కొత్త బియ్యం రావడం వల్ల అన్నం



ఉడకకుండా ముద్దలుగా అవుతుందని ఈ అన్నాన్ని తినడం వల్ల విద్యార్థులు కడుపునొప్పి బారిన పడుతున్నారని కొంతమంది విద్యార్థులు ఈ అన్నం తినడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి ఈ యొక్క బియ్యాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే సైదాపూర్, వీణవంక గురుకుల పాఠశాలలో రైసుమిల్ల మధ్యలో కొనసాగుతుందని దీనివల్ల రైసుమిల్లుల నుండి వచ్చే పొగ వల్ల విద్యార్థులు చర్మ సమస్యలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు స్పందించడం లేదని ఆగ్రహించారు గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేద మధ్యతరగతి విద్యార్థులని ఈ అనారోగ్యం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి నూతన భవనాలకు కేటాయించాలని అలాగే బియ్యాన్ని మార్చాలని విద్యార్థులకు మంచి అన్నం అందించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఏ ఎఫ్ డి ఎస్ జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ ఐటిఐ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజి పాల్గొని వారు మాట్లాడుతూ సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని దీని ద్వారా ప్రతి మనిషికి ఆకస్మికంగా అవసరం పడే ఈ సిపిఆర్ ద్వారా వైద్యం అందించవచ్చు అని వారు ఈ సందర్భంగా అన్నారు. సిపిఆర్ అనేది మనిషికి హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రధమ చికిత్స ద్వారా బ్రతికించే అవకాశాలు ఉంటాయన్నారు. సమాజంలో



హార్ట్ ఎటాక్ అనేది మామూలుగా అయిపోయినది అది వయసుతో నిమిత్తం లేకుండా ఎప్పుడైనా రావచ్చు దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి వైద్య అవసరాలపై అవగాహన పెంచు కోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అవలరించుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారు అన్నారు. సమాజంలో క్రమశిక్షణతో మెలగాలని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోట కొండూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్ హమీద్ పాష,కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ వైశాఖ రెడ్డి,కౌన్సిలర్ఇరపాక నరసింహ,టౌన్ కమిటీ డైరెక్టర్స్ తాళ్లపల్లి శేఖర్,సజావుద్దీన్ పాల్గొన్నారు.



## కీసర: ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు

జన సముద్రం న్యూస్/కీసర ప్రతినిధి:

కీసర మండల పరిధి అంకిరెడ్డిపల్లి గ్రామం సర్వే నంబర్ 687/%రూ% లోని ప్రభుత్వ భూమిని కొందరు ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారంటూ గ్రామానికి చెందిన మోర నాగరాజు ఇటీవలే కీసర మండల ఎమ్మార్వో అశోక్ కుమారికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మార్వో అశోక్ కుమార్ 687/%రూ% సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి అంటూ సూచిక బోర్డును ఏర్పాటు చేయించారు. ఆర్ఎ రమేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటిసోమారం గ్రామానికి చెందిన ఆల్వ పావని – లింగారెడ్డి దంపతుల కుమార్తె జ్యోష్ణ – ప్రవీణ్ రెడ్డిల వివాహం అవుశాపూర్ లోని రాక్ ఎన్ క్లేవ్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి,నాయకులు ఆల్వ బల్వంత్ రెడ్డి,జమ్మిగారి జనార్ధన్,ఎర్రబోతు ఆంజనేయులు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు కోట్ల 20 లక్షలు నిధులతోబీటీ రోడ్డును శంకుస్థాపన. చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామానికి విచ్చేస్తున్నారు బండ సోమవారం మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ గౌడ్ జంగయ్య ఆధ్వర్యంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన కు వచ్చేస్తున్న శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి వారికి స్వాగతం పలికారు బుక్కే ఇచ్చి చాలువాతో ఘనంగా సన్మానించారు. సి ఆర్ ఆర్ బీటీ రోడ్డు 2 కోట్ల 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు బండ సోమవారం గ్రామం నుండి వీరవిల్లి వరకు రోడ్డు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవేజ్ చీస్తి, మాజీ ఎంపీపీ నరాల నిర్మల మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి చిక్కుల వెంకటేశం ,జంగయ్య, పొడిచతోటకూర వెంకటేష్ గురు వెంకటేష్ చల్లగురుగులా రఘుబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామం నుండి బొమ్మలరామారం వరకు బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు .అనంతరం మైలారం కింది తండా లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,అధికారులు, మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సైనిక్ విద్యార్థులు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):తేదీ:21.11.2024 నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు రిశ్వంత్ పదవ తరగతి, హర్షిత్ తొమ్మిదవ తరగతి, తేజేశ్వర్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రత్నం గ్లోబల్ స్కూల్, కరీంనగర్ లో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి ఈనెల 28 తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి లైబ్రేరియన్ ను వారి హౌస్ పేరెంట్స్ క్లాస్ టీచర్స్ అధ్యాపకులను, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్ అభినందించారు.

# సేవాదళ్ జాతీయ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్ ను సన్మానించిన పిట్టల బాలరాజ్



యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయినా కాంగ్రెస్ సేవల వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులోని గాంధీభవన్లో శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కి, కనుకుల జనార్దన్ రెడ్డి, ఆల్ ఇండియా ట్రెజరీ కనుకుల జనార్దన్ రెడ్డి, మాజీ పిసిసి హనుమంతరావు, మాజీ ఎంపీ కేశవరావు, తెలంగాణ ఇన్చార్జి దీపా దాస్ మునిసి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సేవ దళ్లో పనిచేసిన నాయకులకు పార్టీ కోసం ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులకు కాంగ్రెస్ అధికారంలో వచ్చినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు సన్మాన కార్యక్రమం ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ను శాలువాతో సత్కరించారు. ఆల్ ఇండియా ప్రెసిడెంట్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అనుబంధ సంఘంలో 1990 లో విద్యార్థి విభాగంలో ఐదు సంవత్సరాలు ఆరు సంవత్సరాలు యూత్ కాంగ్రెస్ విభాగంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా 2001 నుండి సేవాదళ్ విభాగంలో టౌన్ కార్యదర్శిగా జిల్లా కార్యదర్శిగా జిల్లా జిల్లా చీఫ్ ఆర్గనైజర్ గా జిల్లా సేవాదళ్ చైర్మన్గా 2009 అలాగే 2018 రాష్ట్ర సహా కార్యదర్శి 2023 మూడులో రాష్ట్ర కార్యదర్శిగా ఈ విభాగంలో పని చేసుకుంటూ యాదాద్రి జిల్లా సేవాదళ్ బలోపేతం చేసిన అలాగే అక్కడ జిల్లాలో ఎమ్మెల్యేలు గెలుపు కొరకు ఆలేరు నియోజవర్గం గాని భువనగిరి నియోజకవర్గం గాని సేవాదళ్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయం కొరకు పనిచేసిన నాయకులు అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో సేవాదళ్ కార్యకర్తలు సైనికుల పనిచేసిన భువనగిరిగానే ఆలేరు గాని జనగాం మునుగోడు పనిచేసిన అలాగే ప్రత్యేకంగా నల్గొండ పార్లమెంట్ సేవాదళ్ ఇన్చార్జిగా పనిచేసిన పార్టీ కోసం ముందుండి కార్యక్రమాలు సేవలు అందించినందుకు పార్టీ నేతలు యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ నాయకులకు ప్రత్యేక సన్మానం చేసినట్లు ఆయన వివరించారు. సేవాదళ్లో ప్రశ్నించి పనిచేసే నాయకులకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని భరత కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సేవాదళ్ వారు తెలియజేస్తారని ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడంగానే ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు 500 కు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఆరోగ్యశ్రీ మరెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని రైతుబంధు గాని రైతు రుణమాఫీ గాని ఇంద్రమ్మ ఇండ్లు గాని ఎన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాబోయే రోజుల్లో ఇంకెన్నో కార్యక్రమాలు ఇవ్వాలా 10 సంవత్సరాల నుంచి ఉద్యోగ భర్తీ చేయలే టిఆర్ఎస్ గవర్నమెంట్ చేయలేదని కాంగ్రెస్ గవర్నమెంట్ 50 వేల పోస్టులు భర్తీ చేశారని ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బార్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవీందర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సప్పిడి శిరీష, ఉమారాణి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఉమాకాంత్, రాజేష్ ఠాకూర్, ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొట్టకు అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు బంద్ చెయ్

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కేటీఆర్ కు హెచ్చరిక.



(కరీంనగర్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి నవంబర్ 21) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపడుతుంటే ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకు లగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వ అధికారులపై కిరాయి, మూకలు రౌడీలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకే వెళితే అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు ఆఫ్రికాలోని బనానా రిపబ్లిక్ లాలో కూడా చోటు చేసుకోవని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ కల్పన చేయవద్దా. పరిశ్రమలు నెలకొల్ప వద్దా.. అభివృద్ధి పనులు చేయకూడదా.. అని కేటీఆర్ ను ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ బందిపోట్ల లాగా అమాయక ప్రజలను రెచ్చగొట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వాళ్లు మావాళ్లే అయితే ఏంటి అరెస్టు చేసుకోండి.. మేము చార్లెస్ సోభ్రాజ్ లాగా ఫేమస్ అయిపోతామని విర్రవీగుతున్నారని మండిపడ్డారు. తమకు మహాత్మా గాంధీ కి వచ్చిన సింపతి వస్తదని గల్లా ఎగురేస్తున్నా రని పేర్కొన్నారు. వీధి రౌడీ వేషాలేస్తూ అభివృద్ధి కంటకులు, ఇలాంటి చీడపురుగులను కూకటివేళ్లతో పీకేయాలని ప్రజలే ప్రభుత్వాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులపై అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైనది కాదని, ఇలాంటి విష సంస్కృతిని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇలాగే చేస్తూ ఉంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తుంటే, ఎక్కడ తమ ఉనికి కోల్పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. 1200 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటుచేసి అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే, ఏదో జరిగిపోతుందని కుట్రలు పన్నుతూ అమాయక ప్రజలను రెచ్చగొడుతు న్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటూ అభివృద్ధి కంటకులుగా బీఆర్ఎస్ నేతలు మారవద్దని, ప్రజలే మీకు గట్టి గుణపాఠం చెప్తారని వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు.

# వెంకటేశ్వరపల్లెలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు రావిశెట్టి చంద్రయ్య

### రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత స్ఫూర్తిని చాటాలని పిలుపు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 21) సైదాపూర్:కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయి శెట్టి చంద్రయ్య ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజులు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చేందుకు,50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు చేనేత,గీత కార్మికులకు ఇస్తున్నట్లు మత్స్యకారులకు కూడా పింఛను ఇచ్చే విధంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం దృష్టికి తీసుకుపోవాలని చంద్రయ్య కోరారు.ముదిరాజులను రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఆదుకునేందుకు మంత్రివర్యులు ప్రత్యేక చొరవ చూపించి తద్వారా ముదిరాజులకు న్యాయం చేకూర్చాలని కోరారు.మత్స్యకారులు ఐక్యత స్ఫూర్తిని చాటుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లె ముదిరాజ్ సంఘం నాయకులు రాయిశెట్టి రఘుపతి,గాజరవేణి మల్లయ్య,రాయిశెట్టి ఐలయ్య, పుట్ట భాషవేణిసంపత్,గాజరవేణి వెంకటస్వామి,ముదిరాజ్ సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు

# పేలుళ్ల పై హైకోర్టు విచారణ చేపట్టాలి : ప్రొఫెసర్లు, న్యాయవాదులు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 నవంబర్ కరీంనగర్ నగరం వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన జరిగిన పేలుళ్లపై తదనంతరం జరిగిన పరిణామాలు అన్నింటిపై రమాదేవి కుటుంబ సభ్యులపై జరుగుతున్న దాడులు వేధింపులు వారి ఇంటి పై అక్రమణలు, అక్రమ నిర్మాణాలు హద్దుల చెరిపివేత ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు పెడతామంటూ వేధింపులు, పోలీసు వేధింపులు ఆగస్టు 9న వారి ఇంటి పై ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు, పోలీసులు వారి అనుచరులు మూకుమ్మడిగా రమాదేవి ఇంటిపై దాడి చేసి గాయపరిచి చంపుతామంటూ బహిరంగంగా హెచ్చరించి ఇంటి ఆవరణంలో వస్తువులను ధ్వంసం చేసి విలువైన వస్తువులను పత్రాలను తీసుకెళ్లి ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను కొట్టేసి నానా విధాలుగా బీభత్సం సృష్టించి మారణయుధాలుతో బెదిరిస్తూ బహిరంగంగా చంపుతామని హెచ్చరించిన ఒంటెల సుమ,సత్యనారాయణ రెడ్డి మహిళలు,పోలీసులు వారి అనుచరులు వారి కి సహకరించిన అధికారులు నుండి రమాదేవి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉన్నందున వెంటనే హైకోర్టు సుమోటో కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రొఫెసర్లు, న్యాయవాదులు కోరారు. ప్రముఖ న్యాయవాది కె. లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలోహైకోర్టు న్యాయవాలు పి. పద్మారావు ప్రొఫెసర్లు వెంకట్ దాస్, వెంకట్, ఎం.లక్ష్మణ బోధి తదితరులు పాల్గొని పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు సేకరించినారు. వెంటనే హైకోర్టు సుమోటో కేసుగా నమోదు చేసి బాధ్యులైన ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు,పోలీసులు వాళ్ళ అనుచరులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని "డిమాండ్" చేశారు. గతంలో మునిసిపల్, పోలీస్, రెవెన్యూ, అటవి శాఖ అధికారులు అనేకసార్లు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలు ఎస్వీ రెసిడెన్సి సిసి ఫుటేజ్ లను పరిశీలించి సాక్షులను రికార్డు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండడానికి కారణాలు బహిరంగ%శీ% చేయాలని న్యాయవాదులు, ప్రొఫెసర్లు "డిమాండ్" చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక లత వెంకటేష్ ల కూతురి వివాహం ఎల్బీనగర్ మన్సూరాబాద్ కేబీఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది.ఈ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట పోచంపల్లి మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి,పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మరియు పిఎసిఎస్ చైర్మన్ కందాడి భుపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాల్చందేర్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుతడి సురేష్,వాళ్ళపు విజయ్,ఉపేందర్ రెడ్డి,కటుకూరి నరేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 22,నవంబర్,2024

## ఎలక్ట్రికల్ వెహికిల్ నూతన షోరూం ప్రారంభోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్: బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో ఆత్మీయ సోదరులు వడ్లకొండ అనిల్,ఈదులకంటి గోవర్ధన్ రెడ్డి స్మార్ట్ రైడ్ ఎలక్ట్రికల్ వెహికిల్ నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపిపి గొడుగు చంద్రమౌళి,మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ మన్నె శ్రీధర్,మాజీ ఎంపిటిసి ప్యాచా నాయక్,మాజీ సర్పంచులు గుండ్ల బిక్షపతి గౌడ్,మెటె వెంకటేష్ యాదవ్,పల్లె బాలనర్సయ్య, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్,నాయకులు రంగా రామా గౌడ్,తునిక పోశెట్టి,నిరుగొండ రమేష్,కట్ట ప్రవీణ్, మానుక రాజు యాదవ్,తిప్పారం భానుప్రకాశ్ చారి, గులారి నర్సింహ్మా గౌడ్,కొండ్రా సాయి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ కు మోటార్ బిగింపు



జనసముద్రం న్యూస్,నవంబర్.21, జైపూర్: జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామపంచాయతీ పరిధిలో నీ మద్దులపల్లి హనుమాన్ ఆలయం వద్ద నీటి సమస్య ఉన్నదని ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని బెజ్జాల మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా వెంటనే బోరు మోటరు మంజూరు చేసినందుకు బెజ్జాల గ్రామ ప్రజల తరపున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రంన్యూస్,బీబీనగర్మండలంపదమటిసోమారం గ్రామానికి చెందిన ఆల్వ పావని – లింగారెడ్డి దంపతుల కుమార్తె జ్యోష్ణ – ప్రవీణ్ రెడ్డిల వివాహం అవుశాపూర్ లోని రాక్ ఎన్ క్లేవ్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటిసి సందిగారి బసవయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి,నాయకులు తూపల్లి కొండల్ రెడ్డి,కొరిమీల్ల కృష్ణారెడ్డి,ఆల్వ బల్వంత్ రెడ్డి,జమ్మిగారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 21 మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మంచిర్యాల జిల్లా కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ సూచించారు. గురువారం సాయంత్రం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ భవన్లో న్యాక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ కేంద్రం డైరెక్టర్ ముల్కల ప్రభాకర్, శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులు ఉన్నారు.

## వాహనదారులు సరైన ధృవపత్రాలను కలిగి ఉండాలి : ఎస్సై రాజ్ కుమార్



జనసముద్రం న్యూస్, పినపాక, నవంబర్ 21. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులకు రవాణా శాఖ నిబంధనలపై అవగాహన కల్పించడం ,ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , పరిమితిని మించి తమ వాహన వేగాన్ని పెంచవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పరిమిత వేగంతో తమ ప్రయాణాన్ని కొనసాగించడం మూలాన ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని తద్వారా తమ కుటుంబాలు సంతోషంగా ఉంటాయని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని, మైనర్ల చేత డ్రైవింగ్ చేయించరాదని, వాహనదారులు తమ వాహనం యొక్క అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని ,సీట్ బెల్ట్ ప్రయాణం సురక్షితమని వాహనదారులకు అవగాహన కల్పించారు.

ఈ తనిఖీలలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుడుందెబ్బ జిల్లా కార్యదర్శిగా ధర్ము పటేల్




జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 21 జన్నారం మండలంలోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల నాయకులు ఉరువేత ధర్ము పటేల్ ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఉట్నూర్ లో జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటి సమవేశంలో ఆయనను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసి, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వివరించారు.

## దేవరకొండలో నిర్వహించే కవాతుకు కామ్రేడ్స్ కదలి రావాలి: ఎస్ఆర్.కనకాచారి





జనసముద్రం న్యూస్ నవంబర్ 21: డిండి : నల్లగొండ జిల్లా డిండి మండలం కామేపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత లక్ష్మయ్య వహించగా,సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925 ఏర్పడిన నాటినుండి ఈరోజు వరకు పేద ప్రజల పక్షాన రోడ్లపైకి వచ్చి నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు.దేవరకొండ నియోజకవర్గంలో డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల విజయోత్సవ సంబరాల్లో భాగంగా భారీ కవాతు ఏర్పాటు చేస్తున్నందున కామ్రేడ్స్ అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.పార్టీ శ్రేణులు సభ్యత్వం పునరుద్ధరణ చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారనీ త్వరగా రేషన్ కార్డుల వెబ్సైట్ ను ఓపెన్ చేసి అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు యాజమాన్యాల టార్గెట్!!

**- ముఖం చాటేసినా రాజకీయ నాయకులు!!**
**- అడ్వటైజ్మెంట్ నిరాకరిస్తున్న నాయకులు!!**
**- ఫోటోలకు ఫోజులు ఇచ్చిన రాజకీయ నాయకులు చేతులెత్తిన వైనం!!**





మెదక్ జిల్లా ప్రతినిధి , నవంబర్ 21( జనసముద్రం న్యూస్ ):– సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ఒక్క రూపాయి జీతం లేని జర్నలిస్టుల పట్ల పాలక ప్రభుత్వాలు ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగ సంఘాలు జర్నలిస్టులను అవసరాల కోసం వాడుకొని వదిలిపెడుతున్నారని ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం జర్నలిస్టులకు జీతభత్యాలు లేకపోయినా 24 గంటలు ప్రజా సమస్యల పట్ల పనిచేస్తూ రాజకీయ నాయకుల గురించి ఉద్యోగస్తుల గురించి పేద ప్రజల గురించి నిరంతరం కష్టపడుతున్న విలేకరులకు ఆయా దినపత్రిక యజమాన్యాలు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, సర్కులేషన్ దినపత్రికలు ఇస్తున్న అడ్వర్టైజ్మెంట్ టార్గెట్ పూర్తి చేయలేక ఒత్తిడికి భరించలేక ఆత్మహత్యలు గుండెపోటుతో, దయాబెటిస్ వారితో జర్నలిస్టులు (విలేకరులు) మధ్యలోనే ప్రాణాలు బలికొంటున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి, అయినా ఈ తెలంగాణ రాష్ట్రంలోని అధికార పార్టీలోని నాయకులు గతంలోని ప్రతిపక్ష పార్టీలో పనిచేసిన నాయకులు జర్నలిస్టుల సమస్యల పట్ల అడ్వర్టైజ్మెంట్ పత్రికకు సహకరించకుండా ఇష్టారాజ్యంగా ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ ప్రతిరోజు దినపత్రికల్లో అడ్డదిడ్డిగా అవసరాల కోసం న్యూస్ రాయించుకొని ఈరోజు 2025 సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ అడ్వర్టైజ్మెంట్ కోసం వెళ్లిన జర్నలిస్టుల పట్ల రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్న తీరుతెలంగాణలోనిజర్నలిస్టులు మండిపడుతున్నారు, ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జర్నలిజం లో కూడా కొంతమంది అవగాహన లేకుండా ఇష్ట రాజ్యాంగ ఏమి తెలవకపోయినా విలేకరి అవతారం వ్యక్తి బ్లాక్ మెయిల్ చేయడం వల్లనే అడ్వర్టైజ్మెంట్ ఇవ్వలేకపోతున్నామని రాజకీయ నాయకులు అంటున్నారు, ఎక్కడ చూసినా వందల సంఖ్యలో విలేకరులు అడ్వర్టైజ్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని రాజకీయ నాయకులు అంటున్నారు., కానీ వాస్తవంగా సీనియర్ జూనియర్ సర్కులేషన్ పత్రికలు అసలైన జర్నలిస్టులు ఉన్నా కూడా ఎవ్వరికీ కూడా రాజకీయ నాయకులు ,అధికారులు ఇతర ఏ సంస్థల అయినా కూడా అడ్వర్టైజ్మెంట్ ఇవ్వకుండా నిరాకరిస్తున్నారు, ఒక్కసారి ఆలోచిస్తే కొంతమంది విలేకరి అడ్డం పెట్టుకొని ఏమి తెలవని రాజకీయ నాయకుల చరిత్రలో ఫోటోలు పెట్టి ఆన్లైన్ పత్రికల్లో ఇష్టారాజంగా రాయడం వల్లనే విలువలు కోల్పోతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి, కొంతమంది యూట్యూబ్ ఛానల్ పేరుతోనా లోగోలో పెట్టుకొని ఇంటర్వ్యూలు తీసుకొని మరీ మరీ గంటల తరబడి రోజుల తరబడి ప్రచురించిన కూడా ఒక్క డ్యూటీ మెంటు కూడా ఒక్క అడ్వర్టైజ్మెంట్ ఇవ్వని పరిస్థితి ఉంది, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూట్యూబ్ ఛానల్ ఆన్లైన్ పత్రికల వల్ల వందల సంఖ్యలో జర్నలిస్టులు విలేకరి అనే పేరుతో అడ్వర్టైజ్మెంట్ అడగడం వల్ల ఇవ్వలేకపోతున్నామని రాజకీయ నాయకులు ,అధికారులు ప్రజాసంఘాల నాయకులు వివిధ కంపెనీల యాజమాన్యాలు అంటున్నారు, మొత్తమ్మీద ఇష్టారాజ్యంగా రాజకీయ నాయకుల చరిత్ర తెలవకుండా వాట్సాప్ గ్రూపులో వస్తున్న వార్తలను కాపీ కొట్టి ఇతర పత్రికలో వస్తున్న చెక్కభజన చేసి కాపీ కొట్టి రాస్తూ పబ్బం గడుపుకుంటున్న కొంతమంది విలేకరుల వల్లనే ఈ నష్టం జరుగుతుందని తెలుస్తుంది, జర్నలిజానికి ఉన్న వృత్తి ధర్మం నాశనమైపోతుందని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా గత సంవత్సర కాలం నుంచి ఇష్టారాజ్యంగా ఇతర పత్రికల్లో వస్తున్న వార్తలు, వాట్సప్ లో వస్తున్న వార్తలను కాపీ కొట్టుకొని చెక్కభజన చేసి రాయడం అడ్వర్టైజ్మెంట్ అడగడం మానుకోవాలని రాజకీయ నాయకులు హెచ్చరిస్తున్నారు, మరో పక్క రాజకీయ నాయకులు అవసరాల కోసం విలేకరులను వాడుకుంటున్న సంగతి విలేకరులు ఎందుకు గమనించలేకపోతున్నారని ప్రశ్నలు వస్తున్నాయి, అలాంటి అవగాహన లేని విలేకరుల వల్లనే ఈ సమాజం దుర్మార్గంగా తయారైందని రాజకీయ నాయకులు అంటున్నారు, వెంటనే అనవసరమైన వార్త కథనాలను రాజకీయ నాయకుల చరిత్ర తెలవకుండా వాళ్లు చెప్పిన విషయాలు పత్రికలో రాయకుండా ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి ఆలోచించి రాయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు ,అంతవరకు మార్పు రాదని అప్పుడే అడ్వర్టైజ్మెంట్ వస్తుందని రాజకీయ నాయకులు అంటున్నారు.

## వడ్ల కొనుగోలు సజావుగా జరగాలి



జొన్నరు రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 21 వడ్ల కొనుగోలును సజావుగా జరిగేలా చూడాలని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రికల్చర్, ఐకెపి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, సజావుగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సంగీత, ఏపీఎం బుచ్చయ్య, ఏఈఓ త్రిసంధ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జనసముద్రం న్యూస్ ,నవంబర్ 21,జైపూర్: జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బెజ్జాల మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ గురువారం రోజున ప్రారంభించారు మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి లాభాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటిసోమారం గ్రామానికి చెందిన ఆల్వ పావని – లింగారెడ్డి దంపతుల కుమార్తె జ్యోష్ణ – ప్రవీణ్ రెడ్డిల వివాహం అవుశాపూర్ లోని రాక్ ఎన్ క్లేవ్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి,నాయకులు ఆల్వ బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.



జనసముద్రం న్యూస్,పినపాక , నవంబర్ 21. ఈ నెల 18, 19 మరియు 20 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన లో ఎల్చి రెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ద్వితీయ బహుమతి పొందినట్లుగాఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరా కుమారి తెలిపారు. గురువారం ఆమె పాఠశాలలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అన్నపు రెడ్డి నందు జరిగిన ప్రదర్శనలో విదార్థులు సింధు (10 వ తరగతి),గౌతమి(9వ తరగతి) విజ్ఞార్థులు ప్రదర్శించిన డిజాస్టర్ మేనేజ్ మెంట్ థీమ్ నందు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగినదన్నారు. జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శనకు గాను విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందలు తెలిపారు .

## సీఎం రిలీఫ్ ఫండ్,షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.21, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం హన్మాపురం గ్రామానికి చెందిన ఐదుగురికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను మరియు (ఎండి.జమాల్)కు షాదీ ముబారక్ చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపిపి తోటకూర వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి నర్సిరెడ్డిమోర లింగారెడ్డి,బిచ్చాల మైసయ్య మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

